# నవభూమి హైదరాబాద్

29 జూన్,2025 ఆదివారం|పేజీలు:8

www.epaper.navabhoomi.in




# పేద ప్రజలకు అండగా నిలబడ్డ పీజేఆర్

- హైదరాబాద్‌కు తాగునీటి కోసం పోరాటం
- రాష్ట్ర ఖజానాకు అత్యధిక ఆదాయం ఇక్కడి నుంచే
- 4 నియోజకవర్గాలుగా మారనున్న శేరిలింగంపల్లి
- పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 28:** సీఎల్పీ నాయకుడిగా, మంత్రిగా, కార్మిక నేతగా పి.జనార్ధన్ రెడ్డి మూడు దశాబ్దాలు పేద ప్రజలకు అండగా నిలబడ్డారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కొనియాడారు. గచ్చిబౌలి వద్ద రూ.182.72 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన పిజెఆర్ ఫ్లైఓవర్ ను మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, గ్రేటర్ కమీషనర్ ఆర్వీ కర్ణన్, శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ హేమంత్ భోర?డే, అధికారులు, కార్పొరేటర్లతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి శనివారం సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు. పిజెఆర్ కూతుళ్లు విజయ రెడ్డి, డాక్టర్ అనురాగిణి రెడ్డి, పావని రెడ్డిలను వేదిక పైకి ప్రత్యేకంగా ఆహ్వానించి గౌరవించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి తాగునీటి కోసం కృష్ణ, గోదావరి, మంజీరా నీటి కోసం పీజేఆర్ అవిశ్రాంత పోరాటం చేశారని గుర్తు చేశారు. పీజేఆర్ హయాంలోనే అప్పటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగి హైటెక్ సిటీ రూపుదిద్దుకుందని తెలిపారు. పి.జనార్ధన్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన ఖైరతాబాద్ నియోజకవర్గం 5 నియోజకవర్గాలుగా పునర్విభజన జరుగగా అందులో ఒకటైన ఇప్పుడు గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్న శేరిలింగంపల్లి నియోజకవర్గం 4 నియోజకవర్గాలుగా పునర్విభజన కానుందని సీఎం వెల్లడించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆశావహులైన నాయకులు ఐకమత్యంగా కృషి చేయాలని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్ర ఖజానాకు అత్యధిక ఆదాయం ఈ ప్రాంతం నుంచే వస్తున్నందున అన్ని రంగాల్లో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని తిరిగి తీసుకొని ఐటీ సంస్థలు నెలకొల్పి లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాదును కాలుష్య రహిత, ట్రాఫిక్ రహిత గొప్ప నగరంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ఈ ఫ్లైఓవర్ కు పిజెఆర్ పేరు పెట్టడం గొప్ప విషయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ ఫ్లై ఓవర్ వల్ల ఐటి హబ్, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ఔటర్ రింగ్ రోడ్, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లాంటి ముఖ్యమైన ప్రాంతాలకు సులువుగా చేరుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.1605 కోట్ల నిధులు మంజూరు చేశారని, మరింత అభివృద్ధి కోసం ఎన్ని నిధులయినా కేటాయించడానికి సానుకూలంగా ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చైర్మన్లు పటేల్ రమేష్ రెడ్డి, జెరిపేటి జైపాల్, కార్పొరేటర్లు వి.జగదీశ్వర్ గౌడ్, రాగం నాగేందర్ యాదవ్, వి.గంగాధర్ రెడ్డి, హమీద్ పటేల్, నార్నె శ్రీనివాసరావు, పూజిత జగదీశ్వర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


రిజర్వేషన్ సాధించుకోవడమే ధ్యేయం 3




# మీడియాపై దాడి అమానుషం

- దాడులను ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు
- బాధ్యులందరిపై కఠిన చర్యలు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

**మహా టీవీపై దాడికి డిప్యూటీ సీఎం స్పందన**

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 28:** మీడియాపై జరిగిన దాడిని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మీడియాపై మూకుమ్మడి దాడి చేయడం అత్యంత దురదృష్టకర ఘటనగా ఉప ముఖ్యమంత్రి అభివర్ణించారు. మీడియా హౌసెస్ చెప్పే విషయాలు, జరిగే చర్చలు ప్రజాస్వామ్య యుతంగా జరగాలని ప్రభుత్వం భావిస్తోంది. మీడియాలో జరిగే చర్చలు, చెప్పే విషయాలు అలా లేవని, కేవలము కుట్ర పూరితంగానే జరుగుతున్నాయని ఎవరైనా భావిస్తే చట్ట ప్రకారం నిరసన చెప్పాలి. ప్రజాస్వామ్య బద్ధంగా, శాంతియుతంగా నిరసన చెప్పవచ్చని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

నిరసన చెప్పడంతో పాటు ప్రభుత్వంలోని వ్యవస్థల దగ్గరికి వెళ్లి రాతపూర్వకంగా ఫిర్యాదులు చేయవచ్చన్నారు. మాకు అన్యాయం జరుగుతోంది.. మాకు న్యాయం చేయండి అని చట్టప్రకారంగా ముందుకు వెళ్లి స్వేచ్ఛ రాష్ట్రంలో అందరికీ ఉందన్నారు. ఇలాంటి ఫిర్యాదులపై ప్రభుత్వం పరిశీలన చేసేది న్యాయం చేసేటువంటి వ్యవస్థలు ఈరోజు రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టంగా ఉన్నాయని చెప్పారు.

ఎంతో శాంతియుతంగా, అభివృద్ధికి ఆలవాలంగా ముందుకు సాగుతున్న హైదరాబాద్ మహానగరం తెలంగాణ రాష్ట్రంపై ఇలాంటి దాడులు జరగడం గర్హనీయం అని ఉపముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రానికి, హైదరాబాద్ కు పెద్ద ఎత్తున పెట్టుబడులు రావాలని తద్వారా రాష్ట్రం మరింత అభివృద్ధిలో ముందుకు సాగాలని ప్రభుత్వం అవిశ్రాంతంగా శ్రమిస్తోందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఇలాంటి పరిస్థితుల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ రాష్ట్ర, హైదరాబాద్ నగర అభివృద్ధికి ఆటంకం కలిగేలా చేసే ఇలాంటి దుశ్చర్యలను, వ్యవస్థీకృత దాడులను రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పరిస్థితిలో ఉపేక్షించదని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మీడియా ముఖంగా స్పష్టం చేశారు. అంతేకాక దాడులు చేసిన వారిపై చట్ట ప్రకారం కఠినమైన నిర్ణయాలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

శాంతి భద్రతలను కాపాడే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెనకడుగు వేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. రాష్ట్ర ప్రజల ధనమాన ప్రాణాలను కాపాడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఆయన తేల్చి చెప్పారు. మహా న్యూస్ మీడియా హౌస్ పై జరిగిన దాడిని ప్రత్యక్షంగా పరిశీలించాను.. ఘటనకు సంబంధించిన వివరాలని కూలంకషంగా తెలుసుకోవడం జరిగిందన్నారు.

ఘటన సంబంధించిన ఆధారాలు కూడా ఎక్కడికక్కడే పడి ఉన్నాయి. ఈ ఘటనకు సంబంధించిన ఆధారాలను పోలీసులు సేకరిస్తున్నారు. బాధ్యులందరిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు

# ఎంపీ వద్దిరాజు తన సోదరులతో కలిసి స్వర్గీయ శాగంటి లక్ష్మికి నివాళులు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 28:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన అన్నలు వద్దిరాజు కిషన్, దేవేందర్ తదితర ప్రముఖులతో కలిసి స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో స్వర్గీయ శాగంటి లక్ష్మికి ఘనంగా నివాళులర్పించారు.ఎంపీ రవిచంద్ర వద్ద కారు డ్రైవరుగా పని చేస్తున్న సురేష్ మాతృమూర్తి లక్ష్మి ఈనెల 19వతేదీన మృతి చెందారు.స్వర్గీయ లక్ష్మి దశదిన కర్మకాండ శనివారం ఇనుగుర్తిలో జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన అన్నలు కిషన్, దేవేందర్ తదితర ప్రముఖులతో కలిసి హాజరై లక్ష్మి చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.ఆమె కుమారులు జంపయ్య, సురేష్, వారి కుటుంబ సభ్యులు,బంధుమిత్రులను ఎంపీ రవిచంద్ర, కిషన్, దేవేందర్ లు పరామర్శించి,తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు వెంట మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి,కేసముద్రం సింగిల్ విండో ఛైర్మన్ వెంకన్న గౌడ్,నాయకులు గుజ్జునూరి బాబూరావు,గండు నాగన్న,బేతమళ్ల చంద్రయ్య,గడ్డం వెంకన్న,గాడుదుల రాజన్న తదితరులు ఉన్నారు.

# బోడుప్పల్‌లో సీమ్ లయన్ జిమ్ ప్రారంభం



**ఉప్పల్ -నవభూమి:** బోడుప్పల్‌లో,నూతనంగా ఏర్పాటు చేసిన సీమ్ లయన్ జిమ్ నీ మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డితో కలిసి ప్రారంభించిన బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటు ఇన్‌ఛార్జి రాగిడీ లక్ష్మారెడ్డి,ఈ సందర్భంగా నిర్వహకులకు బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటు ఇన్‌చార్జ్ రార్గిడీ లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు,ప్రజలు. ఆరోగ్యం గురించి అవగాహన ఉండాలి. రోజువారీ ప్రతి ఒక్కరూ మనం వ్యాయామం,చేయాలి.ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటుందని వారు పేర్కొన్నారు

# సౌమ్య మిశ్రాని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



**ఉప్పల్ -నవభూమి:** ఎన్నో యేండ్ల నుండి చర్లపల్లి డివిజన్ సంబంధించిన కాలనీలకి చెందిన రెడ్డి కాలనీ, భగవాన్ కాలనీ,కృష్ణ నగర్,ఎంఆర్ఆర్ కాలనీ నుండి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షకాలం నుండి నీరు బయటికి పోలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జైల్ కి వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన జైళ్ల డైరెక్టర్ జనరల్‌గా సౌమ్య మిశ్రా అక్కడికి వెళ్లి సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వారం రోజుల క్రితం డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ సచివాలయం లో హెూం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలవగా వెంటనే సౌమ్య మిశ్రాకి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు,ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్,రెడ్డి కాలనీ ప్రెసిడెంట్ భూమి రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి,జీవన్ రెడ్డి, సురేందర్ రెడ్డి,వెలుమ రెడ్డి అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# మహాన్యూస్ ఛానల్‌పై దాడి అమానుష చర్య

- దాడి వెనుక ఎంతపెద్దవారున్నా చర్యలు తప్పవని హెచ్చరిక
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 28:** హైదరాబాద్ మహాన్యూస్ ఛానల్ కార్యాలయంపై బిఆర్ఎస్ మూకల దాడిని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది అమానుష చర్య అని పేర్కొన్నారు. మీడియా సంస్థల కార్యాలయాలపై ఈ రకంగా భౌతిక దాడులకు పాల్పడడం, విధ్వంసం సృష్టించడం దారుణమని ఇది పత్రికా స్వేచ్ఛపై దాడి అని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్షాన ప్రభుత్వం తరపున ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించారు. సంస్థలు, వ్యవస్థలపై పెయిడ్ ఆర్టిస్ట్ లతో ఈ విధంగా దాడులు చేయించడం ప్రజాస్వామ్యంలో సరైనదికాదని స్పష్టం చేశారు.. పార్టీ పరంగా ఛానల్స్ నిర్వహిస్తూ పెయిడ్ ఆర్టిస్ట్ లతో ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పత్రికా స్వేచ్ఛను దుర్వినియోగపరుస్తూ ప్రభుత్వంపై ఇష్టమొచ్చిన రీతిలో బురద జల్లుతున్నారని అన్నారు. ఏదైతే నిజాన్ని నిర్భయంగా అధికార పక్షమనో, ప్రతిపక్షమనో తేడా లేకుండా ధైర్యంగా న్యూస్ ప్రచారం చేస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా గాని ధైర్యంగా న్యూస్ ప్రచురిస్తున్న ప్రింట్ మీడియాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డినేతృత్వంలో ప్రజాప్రభుత్వం అండగా ఉంటూ పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి దాడులకు చోటులేదని అన్నారు. న్యూస్ ఛానల్ కార్యాలయంపై దాడికి పాల్పడి హత్యాయత్నానికి ప్రయత్నించిన వారి వెనుక ఎంతటి ఎంత పెద్దవారున్నా వదిలిపెట్టేదిలేదని దోషులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి దాడులను అరాచకాలను సహించేదిలేదన్నారు

# పీజెఆర్ పేరుతో ఫ్లైఓవర్ నామకరణం అభినందనీయం

- కూకట్‌పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం పట్ల కృతజ్ఞతలు
- పేదల హక్కుల కోసం గళమెత్తిన గొప్ప నాయకుడికి ఇదే అసలైన సత్కారం





**కూకట్‌పల్లి, జూన్ 28, (నవభూమి ప్రతినిధి):** రాష్ట్ర రాజధాని అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ సీఎల్పీ నేత పీ. జనార్ధన్ రెడ్డి (పీ.జె.ఆర్) పేరు మీదుగా గచ్చిబౌలిలోని ఓఆర్ఆర్ వద్ద ఫ్లైఓవర్‌కు నామకరణం చేయడాన్ని కూకట్‌పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి హర్షించారు. పీజేఆర్ సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నిర్ణయం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పీ.జె.ఆర్ పేరిట ఫ్లైఓవర్ ప్రారంభించడమంటే... ఓ ప్రజానాయకుని త్యాగాలను, ప్రజాసేవను గుర్తించడమేనని సతీష్ రెడ్డి వ్యాఖ్యానించారు. పీ.జె.ఆర్ హైదరాబాద్ పేదల గొంతు అన్నారు. అతని సేవలు ఎప్పటికీ మరచిపోలేమన్నారు. ఆయన నేతృత్వంలో ఖైరతాబాద్ నియోజకవర్గం అభివృద్ధి దిశగా దూసుకెళ్లిందని, అలాంటి నాయకుడి పేరు ఫ్లైఓవర్‌కు పెట్టడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. శేరి సతీష్ రెడ్డి తన రాజకీయ జీవితానికి మార్గదర్శిగా పీ.జె.ఆర్‌ను కీర్తించారు. రాజకీయ జీవితానికి పునాది పీ.జె.ఆర్ చూపిన మార్గమే అన్నారు. ఆయన అంకితభావాన్ని నేను ఆదర్శంగా తీసుకున్నానన్నారు. ఆయన అడుగుజాడల్లో నడిచి, ప్రజల మధ్యనే రాజకీయ సేవల ద్వారా ఎదిగానని సతీష్ తెలిపారు.

పీ.జె.ఆర్ సేవలకు గుర్తింపుగా ఫ్లైఓవర్ నామకరణం చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి సతీష్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇలాగే ప్రజల కోసం జీవించిన గొప్ప నేతల సేవలకు గుర్తింపు లభించాలన్నారు. పీజేఆర్ సేవలు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలుస్తాయని స్పష్టం చేశారు. పేదల హక్కుల కోసం గళమెత్తిన గొప్ప నాయకుడికి ఇదే అసలైన సత్కారం అని, పీ.జె.ఆర్ ఫ్లైఓవర్ నామకరణం కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మరొక గుర్తింపైన బహుమతిగా నిలవనుందన్నారు.

# సింగరేణి ప్రమాద బీమా పథకం దేశానికి ఆదర్శం

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు
- సింగరేణి ఉద్యోగి కుటుంబానికి రూ.1.2 కోట్ల ప్రమాద బీమా చెక్కును
- అందజేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ జూన్ 28:** రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సింగరేణిలో అమలు జరుపుతున్న ఉచిత ప్రమాద బీమా పథకం కింద ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన ఒక కార్మికుని కుటుంబానికి రూ. 1.20 కోట్ల బీమా సొమ్ము చెక్కును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అందజేశారు. శనివారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ చెక్కును మృతి చెందిన రామగుండం- 1 ఏరియాకు చెందిన సపోర్టు మెన్ పెంద్రి రంజిత్ కుమార్ భార్య శ్రీమతి లతకు అందజేశారు. సింగరేణి కార్మికుడు పెంద్రి రంజిత్ కుమార్‌కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో శాలరీ ఖాతా ఉంది. ఇటీవల ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుడి నామినీగా ఉన్న భార్య శ్రీమతి లతకు రూ. 1.2 లక్షల ప్రమాద బీమా కింద చెల్లించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో అమలు జరుపుతున్న రూ. 1.2 కోట్ల ప్రమాద బీమా పథకం ప్రభుత్వ రంగ సంస్థలకే గాక అన్ని రాష్ట్రాలకు ఆదర్శప్రాయ మైందన్నారు. అనుకోని ప్రమాదంలో కార్మికుడు మృతి చెందినట్లయితే అతని కుటుంబం వీధిన పడకుండా ఆర్థిక భరోసా కల్పించడం కోసం ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. మృతుని కుటుంబానికి త్వరలో కారుణ్య నియామక పత్రాలు అందచేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, రెడ్కో వైస్ ఛైర్మన్, ఎండీ శ్రీమతి అనీలా, ఎస్ బీ ఐ డీజీఎం శ్రీమతి నీలాక్షి సింగ్, రీజనల్ మేనేజర్ శ్రీ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ శ్రీ ఎస్ డి ఎం సుభాని తదితరులు పాల్గొన్నారు.

# సాయి గీతాశ్రమంలో నేడు ధన్వంతరి యజ్ఞం



**మేడ్చల్,- జూన్ 28(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ జిల్లా కండ్లకోయలోని సాయి గీత ఆశ్రమంలో నేడు ధన్వంతరి యజ్ఞం ను నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 10 గంటలకు ఈ యజ్ఞం ప్రారంభమవుతుందని, ధన్వంతరి యజ్ఞం చేయడం వల్ల ఆరోగ్య ప్రాప్తి, దీర్ఘకాలం అనారోగ్యం నుండి విముక్తి కలుగుతుందన్నారు. ధనవంతుడి యజ్ఞంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆశ్రమ ప్రతినిధులు కోరారు.

# తెలంగాణ సరస్వతి పరిషత్‌లో ఘనంగా శివ శక్తీ ధ్యాన యోగ ట్రస్టు కలర్పణం అన్సిఎంట్ ఆర్ట్ మోడ్రన్ పెరల్స్ అవార్డ్స్ కార్యక్రమం







**ఖైరతాబాద్ జూన్ 28(నవభూమి ప్రతినిధి) -** శివ శక్తీ ధ్యాన యోగ ట్రస్టు కలర్పణం అన్సిఎంట్ ఆర్ట్ మోడ్రన్ పెరల్స్ వారి అవార్డ్స్ తెలంగాణ ప్రసరస్వతి పరిషత్ నందు ఘనంగా నిర్వహించారు చీఫ్ గెస్ట్ గా ఉప్పల శ్రీనివాస్ గుప్తా చీఫ్ కోఆర్డినేటర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తెలంగాణ ప్రభుత్వం వారుపాల్గొన్నారు. ఫౌండర్ టి ఎన్ మురారీ, హానరబుల్ ఫార్మర్ భజరంగ్ దళ ప్రెసిడెంట్ బీజేపీ స్టేట్ లీడర్ కోడా మల్లేష్ ,యోగా గురు మెడిటేషన్ కౌన్సలర్ సింగర్ భగవద్గీత ఉపన్యాసకులు నందనం కృపాకర్ , భారత్ స్వాభి మాన్ ట్రస్ట్ జనరల్ సెక్రటరీ ట్రైస్ జెనరల్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు ప్రత్యేక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి వారికి బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డ్స్ విన్నర్లు కు అవార్డ్స్ ప్రధానము చేశారు. , ఎం భూపతి, ఎం కౌశిక్,యశస్వి, తన్వి, శ్రీ డ/%శీ% నవీన్ కుమార్, ఏ హరి కృష్ణ, శ్రీవేణి, సి హెచ్ అక్వారీ, కే మోనా తదితరులు అవార్డు గ్రహీతలు గా నిలిచారు పాల్గొన్న వక్తలు అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.

# బాలానగర్ డిసీపీకి కేంద్ర ప్రభుత్వం ఉత్కృష్ట సేవా పతకం



**కుత్బుల్లాపూర్ - జూన్ 28:(నవభూమి ప్రతినిధి)** గత 15 సం.లుగా శాంతి భద్రతలు కమ్యూనిటీ పోలిసింగ్, మావోయిస్ట్ నిరోధక కార్యకలాపాలలో భాగంగా ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం ఈ అవార్డు ప్రకటించింది. ప్రత్యేకంగా ములుగు, భూపాలపల్లి, ఆసిఫాబాద్‌బిజిల్లాలో మావోయిస్ట్ కార్యక్రమాలు నిరోధించుటలోను, ఆసిఫాబాద్ జిల్లాలో కమ్యూనిటీ పోలిసింగ్‌లో భాగంగా అనేక సేవ కార్యక్రమాల ద్వారా ఆయన గుర్తింపుపొందారు. ప్రతిష్ఠాత్మక ఈ అవార్డు పొందినందుకు పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది, బంధు మిత్రులు అభినందించినారు,

# తిరుమలలో హైదర్‌నగర్ చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన

- ఆకట్టుకున్న రుహని కూచిపూడి నృత్య అకాడమీ నృత్య ప్రదర్శన





**కూకట్‌పల్లి, జూన్ 28 (నవభూమి ప్రతినిధి) :** తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన మండపంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ సౌజన్యంతో నిర్వహించిన చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన పలువురిని అకట్టుకుంది. అన్నమాచార్య ఆర్ట్స్ అకాడమీ ఆస్థాన మండపంలో నిర్వహించిన ఈ నృత్య ప్రదర్శనలో నగరంలోని హైదర్ నగర్ రుహని కూచిపూడి నృత్య అకాడమీ నిర్వాహకురాలు నేరెళ్ల కల్పన ఆధ్వర్యంలో చిన్నారులు నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు. చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శనలో బిందు మాధవి, భావనలతో పాటు పలువురు చిన్నారుల నృత్య ప్రదర్శన ప్రేక్షకులను అలరింపజేశారు. ఈ సందర్భంగా రుహని కూచిపూడి నృత్య అకాడమీ నిర్వాహకురాలు నేరెళ్ల కల్పన మాట్లాడుతూ.. అకాడమీలో కూచిపూడి నృత్యంలో శిక్షణ తీసుకున్న చిన్నారులు తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన మండపంలో కూచిపూడి నృత్య ప్రదర్శన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో అకాడమీ చిన్నారులు అద్భుతమైన ప్రదర్శన చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారన్నారు. ఈ ప్రదర్శనలో చిన్నారుల తల్లిదండ్రులు, అకాడమీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక

- బాలానగర్ ఏసీపీ పి. నరేష్ రెడ్డి




**కూకట్‌పల్లి, జూన్ 28 (నవభూమి ప్రతినిధి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే బోనాల పండుగ, సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తుందని బాలానగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) పి. నరేష్ రెడ్డి తెలిపారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆలయాల కమిటీ సభ్యులు, బోనాల నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ...అమ్మవారి స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ శాంతియుతంగా బోనాల జాతరను జరుపుకోవాలన్నారు. ఆలయ కమిటీలు ప్రత్యేక చొరవతో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే బోనాల పండుగను శాంతియుత వాతావరణంలో జరిపేందుకు పోలీస్ శాఖ ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేస్తోందని పేర్కొన్నారు. మీసేవ ద్వారా తగిన అనుమతులు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాల రవాణా, మహిళల భద్రత, ట్రాఫిక్ సమస్యలు వంటి అంశాల్లో నిర్వాహకులు పోలీసులకు తగిన సహకారం అందించాలని కోరారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం, పుకార్ల ద్వారా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఐలు సరితా, పటేల్ రెడ్డి, హాజీ మియా, నర్సింహులు, పిఎస్ఐలు వెంకటేశం, వినోద్, ఏఎస్ఐ హనుమయ్యతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, బోనాల నిర్వాహకులు పాల్గొన్నారు

# రాజ్యాంగంలోని సోషలిజం, లౌకికవాదాన్ని తొలగించాలని చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధం

- వ్యతిరేకించిన యన్‌యస్‌యుఐ జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీ విభాగం
- జేఎన్టీయూహెచ్‌లో సేవ్ కాన్స్టిట్యూషన్ మార్చ్
- భారత రాజ్యాంగ పరిరక్షణకు యన్‌యస్‌యుఐ కట్టుబడి ఉంది



**కూకట్‌పల్లి, జూన్ 28 (నవభూమి ప్రతినిధి):** భారత రాజ్యాంగంలోని సోషలిజం, లౌకికవాదాన్ని తొలగించాలని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబాలే చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధమని యన్.యస్.యు.ఐ జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీ విభాగం తీవ్రంగా వ్యతిరేకించింది. జాతీయ అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు యూనివర్సిటీలో సేవ్ కాన్స్టిట్యూషన్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకుడు సన్నీ ఇమాన్యూల్ నేతృత్వంలో జేఎన్టీయూహెచ్ ప్రధాన ద్వారం వద్ద యన్.యస్.యు.ఐ నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ప్లకార్డులతో నిరసనకు దిగారు. రాజ్యాంగ విలువలను రక్షించుకోవాలని, లౌకికతకు వ్యతిరేకంగా ఉండే భావజాలాన్ని నెమ్మదిగా దాటించాలనే ప్రయత్నాలను ప్రజాస్వామ్యం చూస్తూ ఊరుకోదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యన్.యస్.యు.ఐ నేతలు ప్రసాద్, చేతన్, సలీమ్, భూమేష్, మనికంఠ, అభిషేక్, చరిత్, సృజన్, సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులందరినీ రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వాములుగా మార్చేందుకు అనేక కార్యాచరణలు చేపడతామని వారు స్పష్టం చేశారు

# పార్కు స్థలం ఏర్పాటు చేయడంపై కాలనీ వాసుల హర్షం



**కుత్బుల్లాపూర్ - జూన్ 28:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల రుక్మిణి ఎస్టేట్ కాలనీలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే బందు 500 గజాల ఆక్రమణపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ వ్యక్తిగతంగా ఫిర్యాదు చేయడం, రంగనాథ్ కూకట్పల్లి జోనల్ కమిషనర్ తో మాట్లాడడమే రాత్రి పార్క్ లో అక్రమంగా నిర్మించుకొని బోర్డులను కూల్చివేయడం కాకుండా పార్కు కాంపౌండ్ వాల్ కూలిన వద్ద నిర్మించడం పార్కు స్థలం అని బోర్డు ఏర్పాటు చేయడంపై కాలనీవాసులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ హైడ్రా టీం కి జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కి ధన్యవాదాలు చెప్పారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుంచి పార్కు స్థలం కోసం ఎన్ని సార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు పార్క్ పరిరక్షించడం చేయలేదని కానీ ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాస్తులు పరిరక్షించడం కోసం హైడ్రా ఏర్పాటు సామాన్య ప్రజలకి వరంలాగ మారిందని, సమస్య పరిష్కారం 12 గంటల్లోపే చేయడంపై కాలనీవాసులు ముఖ్యమంత్రికే హైడ్రా కమిషనర్ కి ధన్యవాదాలు తెలిపారు

## నూతన బోరెవెల్స్ సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్- జూన్ 28:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లోని 21 డివిజన్ సాయి నగర్ స్మశాన వాటికలో నీరు లేక పాదచారులకు ఇబ్బంది పడుతున్నామని గత నేల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించి విన్నపించగా సదరు అధికారులతో మాట్లాడి మునిసిపల్ ఫండ్స్ ద్వారా నూతన బోరెవెల్స్ సీసీ రోడ్డు మంజూరు చేయించి. ఈరోజు నూతన బోరెవెల్స్ మరియు సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి నిజాంపేట్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి .అనంతరం బస్తి వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఓబీసీ సెల్ కన్వీనర్ షెక్ బిక్కన్ షా, మల్లికార్జున్, ప్రవీణ్, నిర్మల, యాదమ్మ, చంద్రకళ, లక్ష్మి, అంజాద్, రఫాత్, మురళి, మీడ శ్రీను, అఖిల్, రహీమ్, వాజిద్, రవి, శేఖర్, సంజీవ రెడ్డి, ఉప్పలయ్య, కార్తీక్, సంతోష్, శ్రవణ్, వీరబాబు, నారాయణా రెడ్డి, మధు, వెంకన్న, విజయ్ బస్తి వాసులు పాల్గొన్నారు.

## కొండాపూర్ ఫ్లైఓవర్ ప్రారంభానికి శేర్లింగంపల్లి నుండి భారీ ర్యాలీ

### పీఎస్‌సీ చైర్మన్ గాంధీ సమక్షంలో ప్రారంభం

**కూకట్‌పల్లి, జూన్ 28 (నవభూమి ప్రతినిధి):** ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నివాసం వివేకనంద నగర్ నుండి, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (పీఎస్‌సీ) చైర్మన్ సమక్షంలో కొండాపూర్ ఫ్లైఓవర్ ప్రారంభ కార్యక్రమానికి భారీ ర్యాలీ బయలుదేరింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్న ఫ్లైఓవర్ కార్యక్రమానికి జనంపల్లి పురంధర్ రెడ్డి నేతృత్వంలో, ఎమ్మెల్యే గాంధీ సూచనల మేరకు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నాయకులు రామకృష్ణ గౌడ్, హరినాథ్, రామ్‌చందర్, ఇబ్రహీం, లింగం, చందు, జి. ప్రసాద్, శ్రీధర్, పవన్, నరసింహారావు, రమేష్, అశోక్ లతో పాటు మహిళా నాయకురాలు సరూప కూడా పాల్గొన్నారు. కొండాపూర్ ఫ్లైఓవర్ ప్రారంభం ద్వారా ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం కానుందని పలువురు అభిప్రాయపడ్డారు





# రిజర్వేషన్ సాధించుకోవడమే ధ్యేయం

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు
- తెలంగాణలో శెట్టిబలిజుల బీసీ హక్కుల పునరుద్ధరణ కోసం సమర శంఖం
- విద్య, ఉపాధి అవకాశాల నుండి తమ పిల్లలు వెనుకబడిపోయారు










**కూకట్‌పల్లి, జూన్ 28 (నవభూమి ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో శెట్టిబలిజ కులస్తులు కోల్పోయిన బీసీ రిజర్వేషన్ ను తిరిగి పొందడమే తమ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు స్పష్టం చేశారు. ఏపీ మాజీ మంత్రి పితాని సత్యనారాయణ సలహా మేరకు హైదరాబాద్‌కు వచ్చిన ఆయన, పలువురు తెలంగాణ ప్రముఖులను కలిసి వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ లతో సమావేశమై, శెట్టిబలిజలను మళ్లీ బీసీ జాబితాలో చేర్చాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో శెట్టిబలిజులకు తీరని అన్యాయం జరిగిందని, విద్య, ఉపాధి అవకాశాల నుండి తమ పిల్లలు వెనుకబడిపోయారని సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. 2014లో బీసీ జాబితా నుంచి శెట్టిబలిజులను తొలగించడం అప్పటి బీసీ కమిషన్ చేసిన తీవ్రమైన తప్పని పేర్కొన్నారు. ఆ కమిషన్ తప్పును ఒప్పుకుని ప్రిన్సిపల్ సెక్రటరీకి లేఖ రాశిందని గుర్తుచేశారు. ఆ తప్పును వెంటనే సరిదిద్దాలని డిమాండ్ చేశారు.

**బీసీ కమిషన్ ఆఫీసుకు భారీ ర్యాలీ...**

బీసీ రక్షణ సమితి ఆధ్వర్యంలో వై ఎఫ్ సి ఏ, టిఎస్ డబ్ల్యూఏ ల ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న శెట్టిబలిజ సంఘాల నాయకులు బీసీ కమిషన్ పిలుపుమేరకు భారీ ర్యాలీగా కమిషన్ కార్యాలయానికి తరలివెళ్లారు. ర్యాలీని స్థానిక ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, రావుల శేషగిరి ప్రారంభించారు. శెట్టిబలిజులకు తిరిగి రిజర్వేషన్ కల్పించేవరకు ప్రభుత్వం ఎదుట ఆందోళన కొనసాగిస్తామని నేతలు హెచ్చరించారు. వినతిపత్రాలు అందజేసిన వారిలో బీసీ యువసేన జాతీయ అధ్యక్షులు పెచ్చెట్టి మురళీ రామకృష్ణారెడ్డి, జంట నగరాల వైఎఫ్‌సీఏ అధ్యక్షులు దంపనబోయిన శ్రీనివాసు, కార్యదర్శి చెల్లుబోయిన ప్రసాద్, వనస్థలిపురం అధ్యక్షులు పి.వి.వి. సత్యనారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శి పితాని శ్రీనివాస్, మోతీనగర్ అధ్యక్షులు కుడుపూడి శ్రీనివాసరావు, గాజులరామారం అధ్యక్షులు రాయుడు గణపతి పాల్గొన్నారు

# రెడ్డి కార్పొరేషన్‌కు రూ. 2 వేల కోట్లు కేటాయించాలి

- ప్రభుత్వ సలహాదారులు వేమ్ నరేందర్ రెడ్డికి రెడ్డి జేఏసీ నేతల వినతి



**మేడ్చల్ - జూన్ 38:(నవభూమి ప్రతినిధి)** రెడ్డి కార్పొరేషన్ కు రూ. 2 వేల కోట్లను ను కేటాయించాలని ప్రభుత్వ సలహాదారులు వేమ్ నరేందర్ రెడ్డి కి రాష్ట్ర రెడ్డి జేఏసీ నేతలు వినతి పత్రం అందజేశారు.రెడ్డి కార్పొరేషన్ కు ఇచ్చిన హామీ ప్రకారం విధి విధానాలు అమలు చేస్తూ రూ. 2000 కోట్లు కేటాయించాలని, హైదరాబాద్ లో రెడ్డి భవనం నిర్మించాలని రాష్ట ప్రభుత్వ సలహాదారులు వేమ్ నరేంద్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగాప్రభుత్వ సలహాదారులు నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి ముఖ్య మంత్రి దృష్టి కి తీసుకెళ్ళి తనవంతు గా కృషి చేస్తా నని హామీనిచ్చారని రాష్ట జేఏసీ చైర్మన్ అప్పమ్మగారి రామ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి జేఏసీ కో చైర్మన్ పైళ్ల హరినాథ్ రెడ్డి రాష్ట్ర కోశాధికారి చిటుకుల నర్సిహ్మా రెడ్డి ,ఉత్త ర తెలంగాణ అధ్యక్షులు పెండ్యాల రామ్ రెడ్డి రాష్ట్ర సలహా దారు జినుగు గోవర్ధన్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు నారెడ్డి రవీందర్ రెడ్డి,కరీంనగర్ అధ్యక్షులు జున్నుతుల రాజీ రెడ్డి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి ,సలహాదారు అనిరుద్ర రెడ్డి ,మేడ్చల్ మహిళ అధ్యక్షురాలు పీసరి రాధిక రెడ్డి కార్యదర్శి బొక్క శ్రీనివాస్ రెడ్డి ,కరీంనగర్ అధ్యక్షురాలు రజిత రెడ్డి మేడ్చల్ సభ్యులు బొక్క జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహాన్యూస్ ఛానల్‌పై దాడి అమానుష చర్య

- దాడి వెనుక ఎంతపెద్దవారున్నా చర్యలు తప్పవని హెచ్చరిక

**తిరుమలాయపాలెం నవభూమి జూన్ 28-** మహాన్యూస్ ఛానల్ కార్యాలయంపై బిఆర్ ఎస్ మూకల దాడిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది అమానుష చర్య అని పేర్కొన్నారు. మీడియా సంస్థల కార్యాలయాలపై ఈ రకంగా భౌతిక దాడులకు పాల్పడడం, విధ్వంసం సృష్టించడం దారుణమని ఇది పత్రికా స్వేచ్ఛపై దాడి



అని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్షాన ప్రభుత్వం తరపున ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించారు. సంస్థలు, వ్యవస్దలపై పెయిడ్ ఆర్టిస్ట్ లతో ఈ విధంగా దాడులు చేయించడం ప్రజాస్వామ్యంలో సరైనదికాదని స్పష్టం చేశారు.. పార్టీ పరంగా ఛానల్స్ నిర్వహిస్తూ పెయిడ్ ఆర్టిస్ట్ లతో ప్రజాస్వామ్యానికి విరుద్దంగా పత్రికా స్వేచ్ఛను దుర్వినియోగపరుస్తూ ప్రభుత్వంపై ఇష్టమొచ్చిన రీతిలో బురద జల్లుతున్నారని అన్నారు.

## మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతరత్న పి.వి చిరస్మరణీయులు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 28:** పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పి.వి.నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. నాడు పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడు తున్నాయని అన్నారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని, నవోదయ విద్యాలయాలు పీవీ హయాంలోనే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారన్నారు. పీవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించదన్నారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు

## ఘట్కేసర్ మున్సిపాలిటీకి నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన పంజాల రాజేష్

**ఘట్కేసర్ - జూన్ 28:(నవభూమి)** ఘట్కేసర్ మున్సిపాలిటీ కి నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన పంజాల రాజేష్ ని మున్సిపల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియ చేసిన ఘట్కేసర్ మున్సిపాలిటీ ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి . ఈ సందర్భంగా జేఏసీ నాయకులు కమిషనర్ ఘట్కేసర్ మున్సిపాలిటీలో ప్రధానంగా రైల్వే వంతెన నిర్మాణం పనుల గురించి స్థానికంగా ఉన్న కొన్ని సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రధానంగా రైల్వే వంతెన నిర్మాణ పనులు నత్త నడకన సాగుతున్న విషయం. బాధితులకు నష్టపరిహార విషయంలో బ్రిడ్జి నిర్మాణంలో ఇరువైపులా ఉన్న నిర్మాణాలను తొలగించి ఆర్టీసీ బస్సులు వచ్చేటట్టు ఇరువైపులా ఉన్న నిర్మాణాలను తక్షణమే తొలగించాలని వారి దృష్టికి తేవడం జరిగింది. కమిషనర్ సానుకూలంగా స్పందించి. త్వరలో ఘట్కేసర్ మున్సిపాలిటీ ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులతో ఒక సమావేశం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు బచ్చు నగేష్ కుమార్ డాక్టర్ మూల్గురం జంగయ్య . ఎండి సిరాజ్ . తదితరులు పాల్గొన్నారు

## జూలై 9 సమ్మెపై డైరెక్టర్ పాకి సమ్మె నోటీసు

**కొత్తగూడెం జూన్ 28 నవభూమి ప్రతినిధి:** కేంద్రం ప్రభుత్వ కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసన గా జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెను సింగరేణిలో కూడా చేయుటకు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న,కొత్తగూడెం రీజియన్ ప్రధాన కార్యదర్శి ఎన్ సంజీవ్ డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు కుసింగరేణి హెడ్ ఆఫీస్ లో యూనియన్ పరంగా సమ్మె నోటీసు శనివారం అందజేశారు. కొత్తగూడెంలో ప్రారంభం కాబోతున్న ఓసి లో మొదటిగా స్థానిక నిరుద్యోగ యువకులకే అవకాశాలు కల్పించాలని,బి రిజిస్టర్ ప్రకారం స్థానికుల్ని ఉద్యోగస్తుల్ని గుర్తించాలని, భూపాలపల్లి సెక్యూరిటీ గార్డ్స్ ని యధావిధిగా కొనసాగించాలని వారు కోరారు.

## స్వేచ్ఛకు నివాళులర్పించిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి జూన్ 28:** సీనియర్ జర్నలిస్టు,టీవీ యాంకర్,కవయిత్రి స్వేచ్ఛ అకాల మరణం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ సంతాపం తెలియజేశారు. శనివారం ఆయన పార్శిగుట్టలో స్వేచ్ఛ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మామిడి సోమయ్యతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, గుడిగ రఘు,రాజశేఖర్, కార్యదర్శి సలీమా తదితరులు స్వేచ్ఛ భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, మీడియారంగంలో చురుకైన జర్నలిస్టుగా, రచయితగా ఎంతో ధైర్యంతో ముందుకు సాగుతున్న స్వేచ్ఛ మరణాన్ని జీర్ణించుకోలేక పోతున్నామని,ఆమె ఆత్మహత్య చేసుకుందంటే నమ్మలేక పోతున్నామని అన్నారు. స్వేచ్ఛ మరణంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్వేచ్ఛ మరణంతో రాష్ట్రం ఒక మంచి మహిళా జర్నలిస్టును కోల్పోయిందని అన్నారు. స్వేచ్ఛ మరణం సమాజానికి తీరని లోటని ఆయన పేర్కొంటూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. అదేవిధంగా స్వేచ్ఛ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఒకేరోజు 557 ఎకరాలలో

# ఆయిల్ పామ్ ప్లాంటేషన్

- ఈ నెలలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 5 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ జరిగేలా చర్యలు తీసుకోవాలి - మంత్రి తుమ్మల




**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 28:** రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా చేవెళ్ల , మంచాల, కందుకూరు, తలకొండపల్లి, ఫరుఖ్ నగర్ మండలాలలోని 111 మంది రైతులకు సంబంధించిన 557 ఎకరాలలో సుమారు 32000 ఆయిల్ పామ్ మొక్కలు నాటడం జరిగింది. మంచాల మండలం బోడకొండ గ్రామంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి , తలకొండపల్లి మండలం చీపునూతల గ్రామంలో కసిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల మండలం, దేవుని ఎర్రవెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య తో పాటు వ్యవసాయశాఖ తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి ఆయిల్ పామ్ గెలల ధర టన్నుకు 12000 మాత్రమే ఉందని, కాని తమ ప్రభుత్వ కృషి వలన ఇప్పుడు వాటి ధర రూ. 18748 గా ఉందని మంత్రి వర్యులు అన్నారు. రైతులు సాంప్రదాయ పంటల స్థానంలో వాణిజ్య పంట ఐన ఆయిల్ పామ్ సాగు వైపు చూడాలని, ఒకసారి ఆయిల్ పామ్ పంట సాగు చేస్తే దాదాపు 30 సంవత్సరాల వరకు ఆదాయం వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ కాలె యాదయ్య మాట్లాడుతూ.. ఆయిల పామ్ పంటలకు డ్రిప్ పరికరాలు సబ్సిడిపై అందచేయాలన్నారు. పథకం కింద ప్యాక్ హౌస్ కి సబ్సిడి అందజేయాలని, సబ్సిడిపై డ్రోన్లను ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా గుడి మల్కాపూర్ పూల, కూరగాయల మార్కెట్ ని.. అజీజ్ నగర్ కు మార్చాలని కోరారు. మంత్రి గారు స్పందిస్తూ.. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మొత్తానికి ఎలాంటి షరతులు లేకుండా డ్రిప్ పరికరాలను సబ్సిడిపై అందచేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఉద్యానవన పంటలకు, పామ్ ఆయిల్ పంటలో వేసే అంతర పంటలకు కూడా సబ్సిడీపై డ్రిప్ పరికరాలు ఇస్తామని అన్నారు. పాలు, కూరగాయల కోసం మన రాష్ట్ర ప్రజలు ఇతర రాష్ట్రాలపై ఆధారపడకుండా ఉండే విధంగా మన రాష్ట్రంలోనే కూరగాయల సాగు, డైరీ లను ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అందుకోసం రైతులు కూడా సాంప్రదాయ పంటలనే కాకుండా ఉద్యానవన పంటలు, కూరగాయలు, డైరీలు ఏర్పాటు చేయాలని కోరారు. రంగారెడ్డి జిల్లాలో వచ్చే నెలాఖరు వరకు 5 వేల ఏకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే శ్రీ కాలె యాదయ్య ,ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, జిల్లా వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులు పాల్గొన్నారు

## నలుగురు ద్విచక్ర వాహనాల దొంగల అరెస్టు

- వారి వద్ద 15 లక్షల విలువైన 11 మంది రెండు చక్రాల వాహనదారుల స్వాధీనం
- రిమాండ్‌కు తరలించిన సూరారం పోలీసులు



**కుత్బుల్లాపూర్- జూన్ 28: నవభూమి (ప్రతినిధి)** నిందితులు దుండిరాజు, సూర్యవంశి ,విజయ్ సాయి కొరెళ్ళ రవిలు వీరు వివిద పోలీసు స్టేషను ల పరిధులలో సూరారం పి.యస్ పరిధిలో -3,దుండిగల్ పి.యస్ పరిధిలో-4సనత్ నగర్ పి.యస్ పరిధిలో - 3మాదాపూర్ పి.యస్ పరిధిలో ఒక్క బైక్ 1 దొంగలించిన నిందితులు...మేడ్చల్ ఏ.సి.పి తెలిపిన వివరాలు ప్రకారం జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించే ఉద్దేశంతో ఈ దొంగతనాలు పాల్పడినట్లు తెలిపారు. సూరారంలో చెప్పులు కుట్టే షాపు ఇద్దరు గతంలో ఒక కంపెనీలో పనిచేసి స్నేహితులుగా మారి మద్యం విలాసాలకు అలవాటుపడి కలసి ఏదైనా దొంగతనం చేసి వాటి ద్వారా వచ్చిన నగదును పంచుకొని వాటితో వారి జల్సాలు చేస్తూ గడిపేవారు, తమ బైకులు పోయాయన్న భాదితుల ఫిర్యాదు స్వీకరించిదొంగతనం జరిగిన ప్రదేశం నుండి సేకరించిన సీసీ కెమెరాలు ఇతర సాంకేతిక ఆధారములను కుణ్ణంగా పరిశీలించిన తర్వాతనిందితులు కట్టమైసమ్మ గుడి నుండి సూరారం పోయే దారిలో క్రైమ్ సిబ్బంది కి ఈ రహస్య సమాచారం అందినది. ఆ తర్వాత నిందితులను అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించగానిందితులు తాము చేసిన నేరాలను అంగీకరించి పైన పేర్కొన్న బైక్స్ ను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించామని సూరారం పి.యస్ లో విలేఖరుల సమావేశంలో వెల్లడించిన మేడ్చల్ ఏ.సి.పి శంకర్ రెడ్డి తెలిపారు

## జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**హైదరాబాద్ - జూన్ 28:(నవభూమి ప్రతినిధి)** మల్లాపూర్ జొప్లా ఎంప్లాయిస్ యూనియన్ సభ్యుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే, ,కార్మిక యూనియన్ అధ్యక్షులు కూన శ్రీశైలం గౌడ్ జొప్లా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని సందర్శించి ఎంప్లాయిస్ యూనియన్ సమస్యలపై కంపెనీ ఎండీ గారితో మాట్లాడడం జరిగింది.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ కార్మికులతో కలిసి ఐఎన్ టియుసిజెండానుఆవిష్కరించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.జొప్లా ఎంప్లాయిస్ యూనియన్ అగ్రిమెంట్, ఎంప్లాయిస్ ఇంక్రిమెంట్ వాటిపై కంపెనీ ఎండీ శ్రీనివాస్ గారితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు..కార్మికుల, సమస్యలపై నిరంతరం పోరాడుతు.. కార్మికులఅభివృద్ధికిదోహదపడతానన్నారు.. కార్మికుల యూనియన్ ప్రెసిడెంట్ కూన శ్రీశైలం గౌడ్ ఎల్లప్పుడు మాకు అండగా ఉంటారని జోప్లా ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జోప్లా



ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ చంద్రమౌళి గౌడ్, వైస్ ప్రెసిడెంట్ వీఎన్ మూర్తి, కె. ప్రవీణ్, ట్రెజరర్ బాలకృష్ణ,జాయింట్ సెక్రెటరీ బాబు కుమార్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో ఉరి వేసుకొని గృహిణి ఆత్మహత్య



**కూకట్‌పల్లి, జూన్ 27 (నవభూమి ప్రతినిధి):** కూకట్‌పల్లి శ్రీనివాసనగర్‌లో విషాదం చోటుచేసుకుంది. మానసిక ఒత్తిడికి లోనైన గృహిణి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన కెవిఎస్‌పి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, బాధితురాలు గంజి నాగలక్ష్మి( 42) తన కుటుంబంతో కలిసి శ్రీనివాసనగర్‌లోని ఆర్‌ఆర్‌ఆర్ రెసిడెన్సీ, బి-బ్లాక్, ఫ్లాట్ నెం:102లో నివాసముంటున్నారు. నెల రోజుల క్రితం ఆమె తల్లి మృతి చెందగా, అప్పటి నుండి ఆమె తీవ్ర మానసిక దిగులులోకి వెళ్లినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో ఆమె భర్త రఘునాథ బాబు కార్యాలయానికి వెళ్లారు. ఇంట్లో ఆమెతో పాటు కుమారుడు ధనుష్ రామ్, చిన్న కుమారుడు ఉన్నారు. ఉదయం 11:45 ప్రాంతంలో స్నానం చేస్తానని చెప్పి బెడ్‌రూమ్‌లోని అటాచ్డ్ బాత్‌రూమ్‌కు వెళ్లిన ఆమె, చాలా సమయం అయినా బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు అనుమానంతో గది తలుపు తట్టారు. కానీ స్పందన లేకపోవడంతో తలుపు బద్దలు కొట్టి లోపలికి వెళ్లి చూడగా ఆమె గదిలోని ఫ్యాన్‌కు శారీసహాయంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న దృశ్యం కనిపించింది. తక్షణమే ఆమెను హొలిస్టిక్ ఆసుపత్రికి తరలించినా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. మానసిక నిరాశ కారణంగానే ఆమె ఈ ఘోర చర్యకు పాల్పడ్డారని కుమారుడు గంజి ధనుష్ రామ్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ ఘటనపై కెపిహెచ్బి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసు ను హెడ్ కానిస్టేబుల్ శ్రీ ఎస్. గోవింద్ రావు దర్యాప్తు చేస్తున్నారు

# మున్సిపల్ అభివృద్ధికి తమ సహకారం అందిస్తాం

## మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక నరసింహారెడ్డి



**కుత్బుల్లాపూర్ - జూన్ 28:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ మునిసిపల్ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కె.చంద్ర ప్రకాష్ ను మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ మర్రి దీపిక నరసింహా రెడ్డి దంపతులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేడ్చల్ మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ దీపిక నరసింహారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ మున్సిపల్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశామని, మునిసిపల్ ప్రగతికి ఎల్లపుడు తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డి ఈ విజయ లక్ష్మి మేనేజర్ శ్రీదేవి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# 30న చలో పూసుగూడెం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**ములకలపల్లి జూన్ 28 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, అశ్వరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు పిలుపు మేరకు సీతారామ ప్రాజెక్టు కలవ ద్వారా సాగునీరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు అందించాలని కోరుతూ ఈ జిల్లాకు అందించకుండా ఎగువ ప్రాంతాలకు తరలించడాన్ని నిరాకరిస్తూ జూన్ 30న జరుగు చలో పూసగూడెం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల ప్రజలు కోరారు. శనివారం నాడు ములకలపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు ములకలపల్లి మండలం, పూసగూడెం వద్దకు హెలికాప్టర్ లో వచ్చి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ హంగు ఆర్భాటాలతో ప్రాజెక్టును ప్రారంభించినప్పటికీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులకు ఒరిగిందేమీ లేదని, సీతారామ ప్రాజెక్టు నుండి జిల్లాలో ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందడం లేదని అన్నారు.

# సమ సమాజానికి పునాదులు వేసిన సంఘసంస్కర్త పివి

- భారతి చట్టం ద్వారా పేదల భూ హక్కులు, అస్తిత్వాన్ని కాపాడుతాం
- పివి మార్గాన్ని ప్రజా ప్రభుత్వం అనుసరిస్తుంది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 28:** ప్రధాని ఇందిరాగాంధీ తీసుకువచ్చిన భూ సంస్కరణలను ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో అమలు చేసి సమ సమాజానికి పునాదులు వేసిన సంఘసంస్కర్త పివి నరసింహారావు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన నెక్లెస్ రోడ్ లోని పి వి ఘాట్ వద్ద నివాళులు అర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. మాజీ ప్రధాని, భారతరత్న, ఆర్థిక సంస్కరణల పితామహుడు మన రాష్ట్రంలో జన్మించడం అందరికీ గర్వకారణం అన్నారు. రాష్ట్రంలో మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, ప్రధానిగా ఆయన తీసుకువచ్చిన అనేక సంస్కరణలు సమాజానికి గొప్ప మేలు చేశాయి అన్నారు. అందరికీ ఒకే రకమైన విద్యాబోధన ఉండాలని ఈ దేశ మొట్టమొదటి మానవ వనరుల శాఖ మంత్రిగా ప్రజాస్వామ్య భావనకు పునాదులు వేశారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. పివి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టే నాటికి దేశం ఆర్థిక, రాజకీయ సంక్షోభంలో ఉందని, ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ఆయన ఈ దేశ ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను గాడిలో పెట్టారని తెలిపారు. తాకట్టులో ఉన్న దేశ బంగారాన్ని విడిపించి ఆర్థిక సంస్కరణలతో ప్రపంచంలో భారతదేశం ఒక బలమైన దేశంగా నిలబెట్టారని తెలిపారు. కాంగ్రెస్ పాలన కాలంలో 24 లక్షల ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేసాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలో పేదలకు పంపిణీ చేసిన భూములను గత 10 సంవత్సరాలు పరిపాలించిన వారు ధరణి పేరుతో రకరకాల ఇబ్బందులకు గురిచేసి పేదల భూములను అన్యాక్రాంతం చేశారని విమర్శించారు. నాడు పంచిన భూములను తిరిగి స్వాధీనం చేసుకొని పేదల అస్తిత్వాన్ని, హక్కులను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని వివరించారు. పీవీ నరసింహారావు మార్గాన్ని ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ తూచా తప్పకుండా అమలు చేస్తుందని వారికి జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు

# పివికి ఘనంగా నివాళులు అర్పించిన నేతలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 28:** భారత రత్న అవార్డు గ్రహీత, మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ పి వి నరసింహ రావు 104 వ జయంతి సందర్భంగా సచివాలయంలోని తన కార్యాలయం లో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వారి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఆర్థిక సంస్కరణల రూపశిల్పిగా, అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన స్వర్గీయ పివి నరసింహారావు సేవలను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కరాష్ట్ర మంత్రులు వెంకటస్వామి, కొండ సురేఖ, ఎంపీ మల్లు రవి , ప్రభుత్వ సలహాదారు సలహాదారు కేశవరావు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి , తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు అలాగే ఘనంగా నివాళులు అర్పించారు














# ఘనంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి



**మేడ్చల్-జూన్ 28:(నవభూమి ప్రతినిధి)** మాజీ ప్రధాని పివీ నరసింహారావు జయంతి వేడుకలను మేడ్చల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వివేకానంద విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని వేడుకలను నిర్వహించారు.మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మండల అధ్యక్షులు రమణా రెడ్డి బీసీ సెల్ ప్రెసిడెంట్ గువ్వ రవి ముదిరాజ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేకు రాజు మాజీ వైస్ చైర్మన్ చిర్ల రమేష్ సీనియర్ నాయకుడు బాల్ రెడ్డి మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ సత్యనారాయమాజీ కౌన్సిలర్ చాపరాజమాజీ కౌన్సిలర్ దేవా మాజీ కౌన్సిలర్ మధుకర్ యాదవ్ మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మున్సిపల్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ దండు శ్రీకాంత్ ఎస్సీ సెల్ జిల్లా శ్యామ్ మేడ్చల్ యూత్ ప్రెసిడెంట్ రాకేష్ యూత్ ప్రెసిడెంట్ నాగరాజు రంజిత్ ముదిరాజ్, నాయకులు బిపిటి రాజు, నాగేశ్వరరావు బాల మల్లేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానిగా నరసింహారావు దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

# మేడ్చల్ మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన కాంగ్రెస్ నేతలు



**మేడ్చల్-జూన్ 28:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ మున్సిపాలిటీ నూతన కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డిని మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా కప్పి సన్మానం చేశారు ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రమణారెడ్డి బీసీ సెల్ ప్రెసిడెంట్ గువ్వ రవి ముదిరాజ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేకు రాజు,మాజీ వైస్ చైర్మన్ చిర్ల రమేష్,సీనియర్ నాయకుడు బాల్ రెడ్డి,మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ,మాజీ కౌన్సిలర్ చాపరాజు,మాజీ కౌన్సిలర్ దేవా మాజీ కౌన్సిలర్ మధుకర్ యాదవ్ మాజీ కౌన్సిలర్ కొడె మహేష్ కురుమ మున్సిపల్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ దండు శ్రీకాంత్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్యామ్మేడ్చల్ యూత్ ప్రెసిడెంట్ రాకేష్ యూత్ ప్రెసిడెంట్ నాగరాజు రంజిత్ ముదిరాజ్, ఫ్నాయకులు బిపిటి రాజు, పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ అసెంబ్లీ టిక్కెట్ రేసులో కిలారి మనోహర్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 28:** రేపు (జూన్ 29)న కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటనకు వస్తుండటంతో జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల అంశం చర్చకు వచ్చే అవకాశం కనిపిస్తోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉపఎన్నిక జరుగబోతోంది. నిజామాబాద్ పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవానికి వస్తున్న అమిత్ షా.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అంశంపై కూడా పార్టీ నేతలకు కీలక సూచలు చేస్తారని సమాచారం. గ్రేటర్ పరిధిలో బీజేపీకి ఉన్న ఏకైక ఎమ్మెల్యే రాజాసింగ్ ఒక్కరే. దీన్ని రెండంకెలకు తీసుకెళ్లాలని కమలనాథులు ఆత్రంగా ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి నినాదంతో ఎన్నికలకు వెళ్లిన తెలంగాణ బీజేపీ కేవలం 8 స్థానాలకే పరిమితమైన సంగతి తెలిసిందే. అందుకే ఈసారి ఆచితూచి వ్యవహరించి జూబ్లీహిల్స్ స్థానం వశం చేసుకోవాలని ప్రణాళికలు వేస్తోంది. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేయించేందుకు సరైన అభ్యర్థి కోసం కమలదళం ముమ్మరంగా మల్లగుల్లాలు పడుతోంది. ఇక, ఈ నేపథ్యంలో బీజేపీ నుంచి బరిలో దిగేందుకు పలువురు నేతలు టికెట్ ఆశిస్తున్నారు

# పీజేఆర్ ప్రజా సేవకు దక్కిన గొప్ప గౌరవం

- ఫ్లై ఓవర్ ప్రారంభంతో ట్రాఫిక్ సమస్యకు తెర
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు
- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ







**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 28:** గచ్చిబౌలి వద్ద నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ కు పీజేఆర్ పేరు పెట్టడం గొప్ప విషయమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. రూ.182.72 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 6 లేన్ల బై డైరెక్షనల్ "పీజేఆర్ ఫ్లైఓవర్" ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శనివారం సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, చైర్మన్లు జెరిపేటి జైపాల్, పటేల్ రమేష్ రెడ్డి, ఫహీమ్, కార్పొరేటర్లు హమీద్ పటేల్, రాగం నాగేందర్ యాదవ్, గంగాధర్ రెడ్డి, వి.జగదీశ్వర్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, పూజిత జగదీశ్వర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, జిహెచ్ఎంసి కమీషనర్ ఆర్వీ కర్ణన్, శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ హేమంత్ భోరడేలతో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పిఎసి చైర్మన్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసుకోవడం సంతోషకరమైనదని, ఈ ఫ్లై ఓవర్ కి పీజేఆర్ పేరు పెట్టడం గొప్ప విషయం అని, ఈ సందర్భంగా సీఎంరేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియచేస్తున్నానని చెప్పారు. పి.జనార్దన్ రెడ్డి ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, మంత్రిగా, సీఎల్పీ నేతగా ప్రజలకు సేవలు అందించారని కొనియాడారు. పేదల క్షేమం కోసం కార్మికుల సంక్షేమం కోసం పాటుపడిన పీజేఆర్ లాంటి మహా నాయకుడికి దక్కిన అపూర్వ గౌరవమని పేర్కొన్నారు. ఫ్లైఓవర్ అందుబాటులోకి రావడం వలన గచ్చిబౌలి జంక్షన్‌లో రద్దీ తగ్గి మాదాపూర్, ఐటి హబ్, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ఔటర్ రింగ్ రోడ్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఇతర ప్రాంతాలకుసులువుగా చేరుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ కె.వెంకా రెడ్డి, జిహెచ్ఎంసి ప్రాజెక్ట్స్ ఎస్ఈ శ్రీలక్ష్మీ, ఈఈ నామ్య, డీఈ హరీష్ బాబు, ఏఈ శివకృష్ణ, జోనల్ ఎస్ఈ శంకర్ నాయక్, డీఈ ఆనంద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేట్లరు, మాజీ కౌన్సిలర్లు, శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు

# మత్తు పదార్థాలతో యువత జీవితాలను నాశనం

- ప్రముఖ రచయిత్రి రేడియో వ్యాఖ్యాత శ్రీలక్ష్మి





**మేడ్చల్- జూన్ 28:(నవభూమి ప్రతినిధి)** మత్తు పదార్థాలతో యువత జీవితాలు నాశనమవుతు న్నాయని ప్రముఖ రచయిత్రి, రేడియో వ్యాఖ్యాత ఐనంపూడి శ్రీలక్ష్మి ఆవేదన వ్యక్తంచేశారు. భయానక పరిస్థితుల్లో ఉన్న మన తెలుగు రాష్ట్రాల యువతను మాదక ద్రవ్యాల నుంచి కాపాడుకోవడం ఒక సవాలుగా మారిందని అన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా గౌడవల్లి లోని సాకేత్ ప్రణామం లో మేధో వికాస వేదిక ఆధ్వర్యంలో ' సమకాలీన అంశాలు - ఆచరణీయ ఆలోచనలు ' అనే అంశంపై చర్చా గోష్టి నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రముఖ రచ్చయిత్రి, రేడియో వ్యాఖ్యాత ఐనంపూడి శ్రీలక్ష్మి మాట్లాడుతూ యుద్ధాల కంటే మాదక ద్రవ్యాలు దేశాన్ని నాశనం చేస్తాయన్నారు. తల్లిదండ్రులు పిల్లల పెంపకం పట్ల పద్ధతిగా ఉండాలని, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించాలని సూచించారు. టీవీ5 ప్రతినిధి ఇడుపులపాటి సాంబశివరావు మాట్లాడుతూ మత్తు పదార్థాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ సందర్భంగా సురేఖ నృత్యం, పలువురి సందేశాత్మక పాటలు , నాటికలు సభికులను ఆకట్టుకున్నాయి.ఈ సమావేశాన్ని కంఠమనేని కుమారి నిర్వహించగా అక్షరయాన్, అభిజ్ఞ భారత్ ఆర్గనైజేషన్ , సీతాస్ చారిటబుల్ ట్రస్టు, జనవిజ్ఞానవేదిక ప్రతినిధులు నాగేశ్వరి , సుధాశేఖర్ , శ్రీదేవి , వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాములపై ఒట్టు వేసి చెప్పు.. ఆసుపత్రి నిర్మిస్తానన్నావా.. లేదా ?

- బాలానగర్ ప్రజలపై చిన్న చూపు చూస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే
- కాంగ్రెస్ పార్టీ ఎ.బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఆరోపణ



**కూకట్‌పల్లి, జూన్ 28 (నవభూమి ప్రతినిధి):** బాలానగర్‌లో ఆసుపత్రి ఏర్పాటు చేస్తానని చెప్పింది అబద్ధమైతే, సీతారాముల వారి దేవాలయం దగ్గర ఒట్టు వేసి చెప్పాలి అంటూ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎ.బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి నిలేశారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రజా ప్రయోజనాలపై వివక్షత చూపుతున్నారని శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలానగర్ ప్రాంతాన్ని ఉపేక్షిస్తూ, కేవలం తన నివాస ప్రాంతమైన కూకట్పల్లికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వడం సరికాదన్నారు. ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ లోని 47 ఎకరాల ప్రభుత్వ లీజు భూముల్లో 100 పడకల ఆసుపత్రి కట్టిస్తానని బహిరంగ సభల్లో స్పష్టంగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి బాలానగర్ ప్రాంతంలో ఉంటే, స్థానిక పారిశ్రామిక ఉద్యోగులు, పేద ప్రజలు మెరుగైన వైద్యం పొందగలరన్నారు. కూకట్పల్లిలో ఆసుపత్రి కట్టడం ఎంత ప్రాధాన్యతనిచ్చారో, అదే శ్రద్ధను బాలానగర్ పై ఎందుకు చూపలేదని నిలదీశారు. బాలానగర్ ప్రజలు కూడా ఓట్లు వేసి గెలిపించినప్పుడు ఎమ్మెల్యే చిన్నచూపు ఎందుకు చూస్తున్నారంటూ ప్రశ్నించారు. ప్రజలంతా ఈ అంశంపై జాగ్రత్తగా ఆలోచించాలని పిలుపునిచ్చారు. అదే సమయంలో, ముఖ్యంగా, గత ఏడాది నుంచి నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ కూకట్పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం ప్రారంభించకపోవడం అన్యాయమని విమర్శించారు.

# ‘నీరు, జీవానికి నాడి’

## బ్లూ కలర్ డే సందర్భంగా సేవ్ వాటర్ కార్యక్రమం






**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 28:** లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ దిల్‌సుఖ్‌నగర్ శాఖలో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. చిన్న పిల్లలకు బ్లూ కలర్ డే ద్వారా రంగుల పాఠాన్ని బోధించడమే కాకుం డా, నీటి ప్రాముఖ్యత గురించి కూడా చక్కటి అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమానికి స్కూల్ డైరెక్టర్లు శ్రీమతి మంజులారాణి కోమటి రెడ్డి అభిషేక్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యా రు. వారు మాట్లాడుతూ “విద్య అనేది పాఠ్యపుస్తకాలకే పరిమి తం కాదు – జీవితం నేర్పే విలువలు కూడా భాగమవ్వాలి. పిల్లలు చిన్నప్పటినుంచే ప్రకృతి పరిరక్షణపై అవగాహన పొందాలి. అందుకే రంగుల భావనతో పాటు నీటి ప్రాముఖ్యతను బోధించేలా ఈ వినూత్న కార్యక్రమం రూపొందించాం.” చిన్న పిల్లలు నీటి డ్రాప్ల దుస్తులు ధరించి, బ్లూ కలర్‌కి సంబంధించిన వస్తువులు తీసుకువచ్చి, జల పరిరక్షణపై నాటికలు, పాటలు, అలంకరణలతో సందడి చేశారు. ఈ కార్యక్రమం ద్వారాబ్లూ రంగు భావనను బోధించటం నీటి విలువ, వినియోగంపై చైతన్యం కల్పించటం పర్యావరణ పరిరక్షణపై చిన్నవయస్సులోనే బలమైన అభిప్రాయం కల్పించటం వంటివి ప్రధాన లక్ష్యాలుగా కొనసాగాయి. లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ ఎప్పటికప్పుడు విద్యను సృజనాత్మకంగా, విలువ ఆధారితంగా, ప్రపంచ సమస్యలపై స్పష్టతతో పిల్లలకు చేరవేస్తూ ముందుకు సాగుతోంది.

# బీజేపీ అధ్యక్ష పదవి.. రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 28:** బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవిపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను కూడా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవి అడుగుతానని అన్నారు. అధ్యక్ష పదవి ఇస్తారా లేదా అనేది పార్టీ అగ్రనేతల ఇష్టమని చెప్పారు. తాను 1995 నుంచి 2009 వరకు హిందూవాహినిలో ఫిజికల్ చీఫ్‌గా పనిచేశానని గుర్తుచేశారు. ఇవాళ(శనివారం) బీజేపీ కార్యాలయంలో రాజాసింగ్ మీడియాతో మాట్లాడారు. 2009లో మున్సిపల్ కార్పొరేషన్ టికెట్‌ని తాను మంగళ్‌హట్ డివిజన్ నుంచి బీజేపీ నేతలను అడిగితే ఇవ్వలేదని అన్నారు. బీజేపీ నుంచి టికెట్ రాకపోవడంతో టీడీపీ తరపున టికెట్ తీసుకొని ఆ సమయంలో కొట్లాడానని.. ఆ తర్వాత టీడీపీ కార్పొరేటర్‌గా గెలిచానని గుర్తుచేసుకున్నారు రాజాసింగ్. 2014లో భారతీయ జనతా పార్టీలో చేరిన తర్వాత గోషామహల్ అసెంబ్లీ నుంచి తాను పోటీ చేసి మొదటిసారి ఎమ్మెల్యే అయ్యానని రాజాసింగ్ తెలిపారు. హిందూ ధర్మసేవా గురించి ఎన్నోసార్లు మాట్లాడనని చెప్పారు. 1998, 2010, 2012లో పలుమార్లు జైలుకి వెళ్లానని గుర్తుచేశారు. ఎమ్మెల్యే అయిన తర్వాత కూడా 77 రోజులు తాను జైలుకి వెళ్లానని వెల్లడించారు. హిందూ రాష్ట్రం, హిందూ ధర్మరక్షణ, గోరక్షణ ఇదే తన సంకల్పమని ఉద్ఘాటించారు.

# ఫ్యూచర్ సిటీ భూ సేకరణ పూర్తి చేయాలి

## పరిశ్రమల శాఖపైన జూబ్లీ హిల్స్ నివాసంలో సమీక్ష నిర్వహించిన సీఎం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 28:** పరిశ్రమల శాఖపైన సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు,సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి.స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్,డైరెక్టర్ ఆఫ్ ఇండ్రస్టీస్ నిఖిల్ చక్రవర్తి,టీజీఐసీసీ వైస్ చైర్మన్ శశాంక హాజరయ్యారు.సమీక్షలో ముఖ్యమంత్రి ఫ్యూచర్ సిటీ భూ సేకరణ తొందరగా పూర్తి చేయాలి డేటా సెంటర్ల ఏర్పాటు పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.. డేటా సెంటర్లు కోసం కావాల్సిన స్థలం సిద్ధం చేయాలి.. పెట్టుబడుల కోసం రాష్ట్రానికి వచ్చే పారిశ్రామిక వేత్తలు ఎవరూ వెనక్కి వెళ్లడానికి వీలు లేదు.. నిమ్జ్ లో మిగిలిఉన్న భూ సేకరణ ను తక్షణమే పూర్తి చేయాలి.. రైతులతో మాట్లాడి భూములు ఇవ్వడానికి ఒప్పించాలి.. ఫ్యూచర్ సిటీ లో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ క్యాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి ఒటిగ్రేటెడ్ స్పోర్ట్స్ క్యాంప్లెక్స్ కోసం అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ ఆర్కిటెక్చర్స్ ను నియమించుకోవాలి. స్పోర్ట్స్ క్యాంప్లెక్స్ లో క్రికెట్,ఫుట్ బాల్,గోల్ఫ్ వంటి అన్ని క్రీడలు ఉండేలా ప్లాన్ చేయాలి.మెగా ప్రాజెక్ట్స్ పైన మంత్రి వర్గ ఉపసంఘం ప్రతి 15 రోజులకు ఒకసారి సమావేశం నిర్వహించి ప్రతిపాదిత ప్రాజెక్ట్స్ పైన చర్చించాలి. 2024 లో గ్లోబల్ కెపబులిటీ సెంటర్స్ వచ్చాయి. 2025 లో ఇప్పటికే 25 గ్లోబల్ కెపబులిటీ సెంటర్స్ వచ్చాయి..మరిన్ని సెంటర్స్ వచ్చేలా కృషి చేయాలి 100 రోజుల ప్రణాళిక సిద్ధం చేసుకొని అధికారులు పని చేయాలి.

# విద్యా చరిత్రను పునఃపరిశీలించాల్సిన అవసరం మనముందుంది





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 28:** ప్రస్తుత పాఠశాల విద్యా విధానాలు, ఉపాధ్యాయుల వేతనాలు, ప్రైవేట్ విద్యా వ్యవస్థలపై జరుగుతున్న చర్చల మధ్య, విద్యా చరిత్రను పునఃపరిశీలించాల్సిన అవసరం మనముందుంది. ప్రముఖ విద్యావేత్త డా. కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు ఇటీవల గాంధీజీ, జోమో కెన్యాటా, మరియు చైనా విద్యా చరిత్రల ఆధారంగా కొన్ని కీలక పరిశోధనలు, పుస్తకాల అధ్యయనాలు ఆధారంగా ఈ అంశాన్ని బలంగా ఉటంకించారు.

ముఖ్యాంశాలు:

**1. బ్రిటిష్ పాలన ముందున్న భారతదేశపు గ్రామీణ విద్యా వ్యవస్థ:**

బ్రిటిష్ పాలకులు గ్రామీణ పాఠశాలలని “తక్కువ స్థాయి”గా పేర్కొంటూ వాటిని ధ్వంసం చేయడమే కాకుండా, కొత్త ఖర్చుతో కూడిన మరియు కేంద్రీకృతమైన వ్యవస్థను ప్రవేశపెట్టారు.

గాంధీజీ మాటలలో, ఈ విధానం “ప్రజలకు చాలా ఖర్చుతో కూడినదిగా” మారింది.

బదులుగా, తల్లిదండ్రుల సహకారం, స్థానిక ఉపాధ్యాయుల చొరవతో అభివృద్ధి చెందిన తక్కువ ఖర్చుతో కూడిన మరియు సమర్థమైన పాఠశాలలు ఉన్నాయని ఆధారాలు తెలుపుతున్నాయి.

**2. ఆఫ్రికాలో విద్యా విలువలు కెన్యాటా చూపిన దృష్టి:**

కెన్యా మాజీ అధ్యక్షుడు జోమో కెన్యాటా వారి రచన **Facing Mount Kenya**లో ఆఫ్రికన్ సమాజంలో పిల్లలు ఇంటి నుండే విద్యను పొందే విధానం ఉంది అని పేర్కొన్నారు.

**The homestead is the school** అనే భావన ఆధారంగా, కుటుంబం మరియు తెగ ఆధారిత బోధనా విధానం కొనసాగింది.

బ్రిటిష్ విధానాన్ని వ్యతిరేకిస్తూ, స్థానికులు ప్రైవేట్ పాఠశాలల ఏర్పాటుకు మొగ్గుచూపారు.

**3. చైనాలో ప్రాచీన ప్రైవేట్ విద్యా చరిత్ర:**

జూ క్సింగ్ అనే పుస్తకం ద్వారా విద్యను చట్టంతో అనుసంధానించిన దెంగ్ షీ



అనే చైనీస్ గురువు ప్రైవేట్ విద్యకు ఆద్యుడిగా చెప్పబడతారు.

ఈ విధానం క్రమంగా ప్రభుత్వ నియంత్రణలోకి వచ్చి, 1952లో చైర్మన్ మావో ప్రైవేట్ పాఠశాలలను జాతీయకరణ చేశారు.

**తాత్పర్యం:**

ఈ విశ్లేషణల ఆధారంగా, కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు వ్యాఖ్యానిస్తూ, “బ్రిటిష్ విధానాలు స్థానిక విలువల్ని, విద్యా సాంప్రదాయాలను ధ్వంసం చేశాయి. విద్య అనేది కేవలం భవనం లేదా పాఠ్యపుస్తకాల కలయిక కాదు. అది మన ఊరి ఉసురుతో కూడిన జీవన విధానం. ఈ అంశాలను పాఠశాల స్థాయిలో పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది.”

**ముఖ్య సూచనలు:**

ప్రైవేట్ పాఠశాలల అవసరం: తల్లిదండ్రుల ఫీజుల ఆధారంగా స్వయం ఆధారిత విద్యా వ్యవస్థల అభివృద్ధి.

స్థానిక ఉపాధ్యాయుల ప్రాధాన్యత: చిన్న వేతనంతో ఎక్కువ నిబద్ధతతో పనిచేసే ఉపాధ్యాయుల విలువను గుర్తించాలి.

విద్యను సమాజం నుండి వేరుచేయొద్దు: ‘ఈ పరిశోధన ఆధారంగా, లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ తమ విద్యా విధానాలలో స్థానిక విద్యా విలువల పునరుజ్జీవన దిశగా అడుగులు వేస్తోంది.

# నేను దేనికీ భయపడను: కొండా మురళి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 28:** కాంగ్రెస్ పార్టీ అంటే తనకు గౌరవం ఉందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి అన్నారు. ఈరోజు (శనివారం) గాంధీభవన్‌లో క్రమ శిక్షణా కమిటీతో కొండా మురళీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 15 పేజీలతో కూడిన నివేదికను కమిటీకి ఇచ్చినట్లు తెలుస్తోంది. అనంతరం మాజీ ఎమ్మెల్సీ మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్సార్‌తో కాంగ్రెస్‌పై తనకు అభిమానం పెరిగిందన్నారు. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలనే తపన తనలో ఉందన్నారు. బహిరంగ విమర్శలు చేయడం మంచిదో చెడునో అంతరాత్మకు తెలుసన్నారు. ‘నేను బలహీనుడినా.. బలవంతుడినా అనేది అందరికీ తెలుసు. నన్ను రెచ్చగొట్టొద్దు. నేను రాజీనామా చేసి కాంగ్రెస్‌లోకి వచ్చా. కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి రాజీనామా చేస్తారో లేదో ఆయనే తేల్చుకోవాలి. బీసీలను గౌరవించాలని కోరా. నేను దేనికి భయపడను. సీఎం, పీసీసీ అంటే గౌరవం ఉంది. మళ్ళీ అవసరం వచ్చినప్పుడు వరంగల్‌లో మాట్లాడుతా’ అని కొండా మురళి పేర్కొన్నారు.